విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కార్మికుల సమస్య పరిష్కారంలో 'కరపాటి' పెద్దన్నపాత్ర

విశాలాంధ్ర-మచిలీపట్నం : కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కరపాటి పెద్దన్నపాత్ర పోషించేవాడని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు అన్నారు. స్థానిక ఓగీస్ పేటలో బుధవారం తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన కరపాటి సత్యనారాయణ సంతాప సభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నుంచి శారీరకంగా దూరమైనప్పటికీ ఉద్యమాల రూపంలో మనతోనే ఉన్నాడని, ఏ సమయంలో ఎవరు ఇబ్బందితో వచ్చినప్పటికీ నేనున్నాను అంటూ.. ముందుకు వచ్చిన వ్యక్తి కరపాటి అని, స్థానికంగానే కాకుండా రాష్ట్రంలో కూడా కార్మిక సమస్యలపై నాయకులకు, అధికారులకు సలహాలు ఇచ్చే వారిని ఆయన అన్నారు. అంతేకాకుండా రెల్లి కులానికి పెద్దదిక్కుగా ఉంటూ రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయమని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఏఐటీయూసీకి ఆయన చేసిన సేవలు మరువ లేమని ఆయన వెల్లడించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాడిపత్తి తాతయ్య మాట్లాడుతూ కరపాటి అట్టడుగు వర్గం నుండి అతను ఎదగడమే కాకుండా అతను చుట్టుపక్కల వారిని కూడా ఎదిగేలా చూడడం అతని మనస్తత్వం అని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడిగా ఎదిగి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై పరిష్కారమయ్యే దిశగా అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తిని ఆయన అన్నారు. అలాగే మచిలీపట్నంలో అన్ని రంగాలలోని అన్ని ప్రజాసంఘాలలో ఆయనకు మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తిని అయిన కొనియాడారు. ఉద్యమాల ద్వారా ఆయన ఆశయాలను మనం భుజాన వేసుకొని ముందుకు వెళ్దామని ఆయన అన్నారు. వైయస్సార్సీపి నాయకులు, మాజీ కౌన్సిలర్ కొలుసు హరినాధ బాబు మాట్లాడుతూ కరపాటి మనతో లేడు అనే నిజానికి జీర్ణించుకోలేకపోతున్నామని, ఏ పని ఉన్న ఎటువంటి సమస్య అయిన సాధించేవరకు వదిలిపెట్టేవాడు కాదని, ముఖ్యంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశాడని ఆయన అన్నారు. సీపీఎం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ కరపాటి గురించి మాట్లాడాలంటే కార్మికుల పక్షాన నిలబడి ఎటువంటి సమస్యనైనా సాధించే వ్యక్తిత్వం గల మనిషిని ఆయన అన్నారు. కరపాటి చేసిన సేవలు మనం ఎప్పుడు గుర్తుపెట్టుకుంటూ ఆయన ఆసయ సాధన కోసం మనం కృషి చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదల పట్ల, కార్మికుల పట్ల సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా తెలుసునని, అతను లేడు అనే విషయం నన్ను కలంచి వేస్తుందని పోరాడే పటిమ కరపాటి నుంచి నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, సీపీఐ నాయకులు గుర్రం వెంకటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు, పట్టణ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, కార్గో యూనియన్ నాయకులు తురక లక్ష్మయ్య, సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు తాడిశెట్టి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక కృష్ణా యూనివర్శిటీలోని స్ట్రాంగ్ రూముల్లో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరుస్తారని, పోలింగ్ కూడా ఇక్కడే జరిగి, ఫలితాలు ఇక్కడనుండే వెలువరించే నేపథ్యంలో అక్కడ భద్రత ఏర్పాట్లను, మూడంచెల భద్రతను ఏర్పాటుచేసి అనుమతి లేని వారిని రానియ్యకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు-2024 ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, మరియు కౌంటింగ్ కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తో కలసి కలెక్టర్ పి రాజబాబు సందర్శించి అక్కడ ఏర్పాట్లను సమీక్షించారు. వీరితోపాటు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి.వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్.వి.డి ప్రసాద్, 7 నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్స్, ఇతర రెవెన్యూ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. 7 నియోజకవర్గాల్లో పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సలన్నీ కృష్ణా విశ్వ విద్యాలయంలో స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరచడం మరియు పోలింగ్ కూడా ఇక్కడే జరిగి, ఫలితాలు ఇక్కడనుండే వెలువరించే నేపథ్యంలో అక్కడ భద్రత ఏర్పాట్లను, మూడంచెల భద్రతను ఏర్పాటుచేసి అనుమతి లేని వ్యక్తులను ఎవరిని కూడా లోనికి ప్రవేశించకుండా చూడడానికి విశ్వవిద్యాల అధిపతులతో మాట్లాడారు. అలాగే స్ట్రాంగ్ రూమ్స్ చుట్టూ గల రక్షణ, అదనంగా ఏర్పాటు చేయాల్సిన అంశాలను గురించి కలెక్టర్ ఎస్పీఅధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బ్యాలెట్ బాక్సులు కృష్ణ యూనివర్సిటీకి చేరిన దగ్గర నుండి పోలింగ్ జరిగే సమయం, మరియు ఫలితాలు వెలువరించిన అనంతరం తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసిన భద్రతా ప్రమాణాలు గూర్చి అధికారులతో చర్చించారు. అలాగే స్ట్రాంగ్ రూములను గూర్చి ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్స్ కలెక్టరుకు ఎస్పీకి వివరించారు.

పామరులను మెప్పించిన మొల్ల

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : పామరులకు అర్థమయ్యే రీతిలో రామాయణం రచించి కీర్తి గడించిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ అని కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. మొల్లమాంబ జయంతి వేడుకలను పురస్కరించుకుని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మొల్లమాంబ జయంతి వేడుకలు నిర్వహించుకుంటున్నామని, తొలి తెలుగుమహిళాకవయిత్రిగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో మొల్ల రచించిన రామాయణం రాజులకు అంకితం ఈయకుండా, శ్రీకంఠ మల్లేశ్వర స్వామికి అంకితం చేసిన మహనీయురాలు అన్నారు. ఆమె రచనల్లో సరళత, ఆధ్యాత్మికత, గత 500 సంవత్సరాలుగా ఎంతో ప్రజాదరణ పొందాయని, అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆమె విగ్రహం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సాధికారత అధికారి జి.రమేష్, సహాయ బీసీ సంక్షేమ అధికారులు వై. ఇందిర, ఏ. దివ్య, విజయ్ కుమార్, కుమ్మరి శాలివాహన సంఘ నాయకులు అంబటి బసవ శంకర్రావు, బీసీ వసతి గృహాల సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌరసత్వ చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ-గన్నవరం : భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సిఏఏ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్ రఘు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఏఏ చట్టానికి వ్యతిరేకంగా శుక్రవారం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ రఘు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ దేశంలో మత పరమైన వివాదాన్ని తీసుకొచ్చి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. సిఏఏ చట్టం నాలుగు సంవత్సరాల క్రితం తీసుకోచ్చి వెనుక్కితగ్గి ఎన్నికల సమయంలో తీసుకొచ్చి హిందూ దేశంగా చేప్పటమే అన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్రజోషి మాట్లాడుతూ దేశంలోని ప్రజల ఐక్యతకు దెబ్బతీసే సిఏఏ చట్టం తీసుకురావడంపై వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ చట్టాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, రానున్న ఎన్నికలలో బీజేపీని దానిని బలపర్చే మిత్రపక్షాలను ఓడించాలని కోరారు. సీఏఏ చట్టం పేరుతో దేశంలో ముస్లిం మైనార్టీలపై దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కట్టవరపు విజయరావు, కె మోహనరావు, నూతక్కి మోహనరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, సీపీఎం కార్యదర్శి యం ఆంజనేయులు, జిల్లానాయకులు కళ్ళం వెంకటేశ్వరవు, మహిళ నాయకులు యం జయ్యమ్మ, మిరప నాగేశ్వరవు, అనుమోలు వెంకటేశ్వరవు,ఉదయ్ సాంబశివరావు, సర్దార్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ తీసుకెళ్తే సస్పెన్షన్ : డీఈఓ

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: పదో తరగతి పరీక్షల నేపథ్యంలో సెల్‌ఫోన్ తీసుకువెళ్తే సస్పెండ్ చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారిణి తహెరా సుల్తానా అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగుతాయని, ఈ సమయంలో పరీక్షా కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించామన్నారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని, తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసు కెళ్లడాన్ని అనుమతించరన్నారు. వీరు తమ సెల్‌ఫోన్లను ఆరుబయటే పెట్టాల్సి ఉంటుందని పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారన్నారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తామని, పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తామనీ, నిరుడు పదో తరగతి ప్రశ్నపత్రాలు వాట్సాప్‌లలో ప్రత్యక్షంకావడం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఎస్సెస్సీ బోర్డు ఈ నిర్ణయం తీసుకొన్నదన్నారు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించామని, విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్‌చేసుకునే అవకాశాన్నిచ్చా మన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చని, ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్,ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్,ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నామన్నారు.

కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-పెడన: పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం చైర్ పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో అజెండాలోని ఐదు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు పెడన పంచాయతీ ఉండగా వార్డు సభ్యుడిగాను మున్సిపాలిటీ అయ్యాక వార్డు కౌన్సిలర్ గాను వ్యవహరించిన దివంగత నాయకుడు గరిక ముక్కు పెద్ద నాంచారయ్య చిత్రపటాన్ని కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించింది ఈ అంశంపై 8వ వార్డు 21 వార్డు కౌన్సిలర్లు కటకం ప్రసాద్ పిచ్చుక సతీష్ లు మాట్లాడుతూ పంచాయతీ సభ్యుడిగా గాను కౌన్సిలర్ గాను నాంచారయ్య ప్రజలకు మరువలేని సేవలు అందించారని వారు ప్రశంసించారు అయితే 12వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా.శివపామని మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ సభ్యులుగా పనిచేసి అనంతర కాలంలో మృతి చెందిన వారందరి చిత్రపటాలను కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు కాగా పదకొండవ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో 14 మంది అక్రిడేషన్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ సమావేశం తీర్మానించింది. మున్సిపాలిటీ స్థితిగతులను గురించి నూతన కమిషనర్ కు కౌన్సిలర్ కటకం ప్రసాద్ వివరించారు త్రాగునీటి పారిశుధ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో టీపీఓ ఏసుబాబు ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు ఏఈ రామాంజనేయులు సీనియర్ అసిస్టెంట్ కె వి ఎస్ సుందరం శానిటరీ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జీ.గీతాభాయ్ బుధవారం చల్లపల్లిలోని కీర్తి హాస్పిటల్ తనిఖీ చేశారు. జిల్లా స్థాయి తనిఖీ బృందంతో కలిసి వచ్చిన ఆమె ఆసుపత్రిలో ఏ.ఆర్.టీ చట్టం ద్వారా సహాయ పునరుత్పత్తి సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటుకు అనువైన సదుపాయాలను, ఏర్పాట్లను పరిశీలించారు. అసిస్టెంట్ రీ-ప్రొడక్టివ్ టెక్నాలజీ ప్రజల్లో ఉన్న వంధ్యత్వం పరిష్కరించడానికి ప్రధానంగా ఉపయోగించారు. ఏ.ఆర్.టి ద్వారా సంతాన ఉత్పత్తి చికిత్స చేయటానికి కావాల్సిన మానవ వనరులు, యంత్ర సామాగ్రి, సాంకేతిక పరికరాలు పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే వైద్య సేవలు, వాటి ధరల పట్టిక పరిశీలించారు. ఆసుపత్రి యాజమాన్యం నిర్వహించాల్సిన రికార్డులు, చికిత్స విధానాలపై సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో చట్టప్రకారం నమోదు కాని వైద్యశాలలు, పరీక్షా కేంద్రాలపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని వైద్యశాలలు, క్లినిక్స్, పాలీ క్లినిక్స్ లేబరేటరీ సెంటర్స్, స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి తనిఖీ కమిటీ సభ్యులు డాక్టర్ బి.శృతి, డాక్టర్ వినీల్, డాక్టర్ గౌతమి, డాక్టర్ శ్రావణి, పి.మస్తానమ్మ, బి.రాజేంద్రకుమార్ డాక్టర్ కీర్తి లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-చల్లపల్లి : గ్రామ పంచాయతీ సాధారణ నిధులు రూ. 5.25 లక్షలతో రెండు రహదారుల నిర్మాణపు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక నారాయణరావునగర్ కాలనీలో జీఎస్బీ రహదారులను నిర్మించనుండగా, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మెండు కొండలు, వార్డు సభ్యుడు షేక్ సిలార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపి తదితరులు పాల్గొని భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

15న రిటైర్డ్ ఉద్యోగుల వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 15న గన్నవరం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు తెలిపారు. శుక్రవారం ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1 వరకు నిర్వహిస్తమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ .టెస్టులు నిర్వహిస్తారన్నారు.

రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులకు రావాల్సిన ధాన్యం బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక గుంటూరు బాపనయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన 21 రోజులలో పు రైతుల డబ్బు జమ చేస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు బూటకం అని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసే రెండు నెలలు అయినా నేటి వరకు రైతుల బకాయిలు చెల్లించకపోవడం దారుణం అన్నారు.ప్రస్తుతం మినుము తీత, పంట నూర్పిడికి అవసరమైన కూలీలకు కూలి చెల్లించేందుకు యంత్రాలకు అద్దె చెల్లించేందుకు డబ్బులు లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణాలు ఇచ్చేందుకు వడ్డీ వ్యాపారులు సైతం ముందుకు రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రైతులకు చెల్లించవలసిన ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా ప్రచారంలో కాగిత కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-కృత్తివెన్ను : తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పెడన అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ మండలంలో ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని కోమల్లపూడి గ్రామ పంచాయతీలో బోలుగొంది, పాటిమీద, కొముల్లపూడి గ్రామాలలో బుధవారం ఆయన ప్రజా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కూటమి అధికారులకు వస్తే సామాన్య ప్రజలకు జరిగే మంచిని గురించి ప్రజలకు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇచ్చి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. తన తండ్రి కాగిత వెంకటరావు ఆశయాల సాధన కోసం తను నిరంతర కృషి చేస్తానని ప్రజలతో అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టిడిపి మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, నెక్కంటి విజయ భాస్కరరావు, జనసేన పార్టీ నాయకులు కూనసాని నాగబాబు, పులగం శ్రీనివాసరావు, కూనసాని శ్రీనివాసరావు, బస్వాని బంగారాజు, పాలపర్తి తాతాజీ, పత్తిపాటి రామాంజనేయులు, వలవల తాతాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తమ పర్యాటక గ్రామంగా 'కూచిపూడి'

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్యక్షేత్రమైన 'కూచిపూడి'ని ఉత్తమ పర్యాటక గ్రామంగా ఎంపిక చేసినట్లు కేంద్ర పర్యాటక శాఖ (న్యూఢిల్లీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనేజర్ బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ జిల్లా ఆఫీసర్ జి రామ్ లక్ష్మణ్ తెలిపారు. అధికారులిద్దరు బుధవారం కూచిపూడి లోని నాట్య పుష్కరిణిచెరువును, నాట్యాచార్యులఇలవేల్పైన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయన్ని, కూచిపూడి నాట్య లెజెండ్ పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం విగ్రహాన్ని,స్మృతిసదనాన్ని, శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి నాట్య కళా పీఠం, రైతు బజార్, డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్, సచివాలయ సముదాయాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. నాట్య కళా పీఠంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ద్వారా దీనికి సంబంధించిన పలు విషయాలను వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, లైబ్రరీ రియన్. ఏలేశ్వరం ఫణికుమార్ , ఎంపీ ఏ విద్యార్థులుపాల్గొన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఆధ్వర్యంలో కూచిపూడి (నాట్యం), ఘంటసాల (బౌద్ధ క్షేత్రం), పోలవరం (చేనేత రంగం) రెండు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వానికి పంపగా కూచిపూడినినామినేట్ చేశారన్నారు. సమాచారాన్ని సేకరించి వీడియోల లో నిక్షిప్తపరిచిఉన్నతాధికారులకు నివేదిక ద్వారా రూపొం దించనున్నారు. వీరు అంతకు ముందుగా కూచిపూడి పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ భవాని, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శి కె వీరాంజనేయులు ద్వారా గ్రామ సమాచారం పూర్తిగా సేకరించారు.

చదువుల తల్లికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్ లో పదవ తరగతి చదివే విద్యార్థులు బుధవారం చదువుల తల్లైన సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 18వ తారీకు నుంచి మొదలయ్యే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను బాగా రాసేందుకు, చదివేందుకు ఆశీస్సులు ఇవ్వాలంటూ ప్రార్థనలు చేస్తూ మతాలకు అతీతంగా పూజ చేసుకున్నారు, ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఎస్ సాయికుమార్ విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు, అనంతరం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించుకున్నారు.

బాలికల పౌష్టికాహారంపై దృష్టి : నాగలక్ష్మీ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కౌమార దశలో ఉన్న బాలికలకు పౌష్టికాహారం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మీ అన్నారు మండల పరిధిలోని నాగన్నచెరువు గ్రామపంచాయతి నెహ్రూ నగర్ లోని అంగన్వాడి కేంద్రం నందు పోషణ పక్వాడా పక్షోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మల్లంపూడి గ్రామంలో ఒకటి ,రెండు అంగన్వాడి కేంద్రలలో కుడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ షర్మిల ,ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు జె ఉషారాణి, వాణి, కృష్ణకుమారి కిశోరీ బాలికలు, గర్భిణిలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : లక్ష్మీపురంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం లక్ష్మీపురం కేసీపీ కర్మాగారం సమీపంలో కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం ప్రకారం బందరు సమీపంలోని చిలకలపూడికి చెందిన ఎన్.నాగశ్రీను అనే వ్యక్తిని రాంగ్ రూటులో వచ్చిన కారు ఎదురుగా ఢీ కొట్టింది. నాగశ్రీను చల్లపల్లి వైపు నుంచి వెళుతుండగా కారు మచిలీపట్టణం వైపు నుంచి దూసుకు వచ్చింది. 108లో విజయవాడ ఆసుపత్రికి తీసుకువెళ్లుండగా నాగశ్రీను మృతి చెందాడు.

గ్రామపంచాయతీ కార్యాలయం-గోగినేనిపాలెం
టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, గోగినేనిపాలెం గ్రామ పంచాయతీలో 2024-2025వ సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది.15-03-2024 వ తేదీ మధ్యాహ్నం గం॥02.00 ని॥లు నుండి 03.00 గం॥లకు వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజున సాయంత్రం 04.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరు కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ	01	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000 లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	వీధి దీపముల నిర్వహణ	01	"	

గమనిక : సదరు టెండరు విషయములో గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంటు చేయబడును.

సం/- కుంపటి సుశీల, సర్పంచ్, గోగినేనిపాలెం
సం/- డి.రమాదేవి, కార్యదర్శి, గోగినేనిపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం-పాపవినాశనం
టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, పాపవినాశనం గ్రామ పంచాయతీలో 2024-2025వ సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది.15-03-2024 వ తేదీ ఉదయం గం॥10.00 ని॥లు నుండి 11.00 గం॥లకు వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజున మధ్యాహ్నం 12.30 గం॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరు కాలము	ధరావత్తు
1.	వీధి దీపముల నిర్వహణ	01	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000 లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	మంచినీటి సరఫరా నిర్వహణ	01		
3.	చేతిపంపుల నిర్వహణ రిపేరు	01	"	

గమనిక : సదరు టెండరు విషయములో గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంటు చేయబడును.

సం/- కుంపటి అనిత, సర్పంచ్, పాపవినాశనం
సం/- డి.రమాదేవి, కార్యదర్శి, పాపవినాశనం

సర్టిఫికెట్లు పోయినవి

కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెదపూడి గ్రామస్తురాలునైన ముత్యాల వెంకటేశ్వరరావు గారి కుమార్తె ముత్యాల శిరీషకు చెందిన పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ (బి ఎ) మార్కులు లిస్టులను(ఒరిజినల్స్) ఫోటోస్టాటు తీసుకొనడానికి కూచిపూడికి ఈనెల 5వ తారీఖున బైక్‌పై నా భర్త బీమాల అజయ్ కుమార్‌తో కలిసి వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. నేను వెనక్కి వెళ్లి చూసినా ఫలితం కనబడలేదు. కావున కూచిపూడి పోలీసులు నా సర్టిఫికెట్లు ఇప్పించడానికి తగు చర్యలు తీసుకొని కోరుచున్నాను. నేను నా ఒరిజినల్ సర్టిఫికెట్లను ఏ విధమైన దుర్వినియోగము పరచలేదు.

ముత్యాల శిరీష, భర్త బీమాల అజయ్ కుమార్
పెదపూడి, మొవ్వ మండలం, పాలకేంద్రం వెనక
ఇంటి నెంబరు2-118
89192 89949

IN THE COURT OF XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
M.V.O.P.234/22

Between:
Kagga Vijaya Durga & 2 others ... Petitioners
V/s
Ch. Durga Prasad .... Respondent
To,
Ch. Durga Prasad, S/o. Madhava Rao, R/o.D.No.3-56/A, Vutukuru, Narayanapuram, Mudinepalli, Krishna Dist.
Please take notice, that the above M.V.O.P. 234/22 filed agaiest you. on the file of XII Addl. District Judge, Vijayawada is posted on 25-03-2024 for your appearance. Appear in person (or) through advocate on 25-03-2024 by 10.30 am before the above court else the matter will be decided by in your absence.

Dt: 13-03-2024, Vijayawada
Gousia Pyari, Advocate for Petitioners

గ్రామ పంచాయతీ కార్యాలయం- వి.రుద్రవరం ఘంటశాల (మం॥)
టెండరు ప్రకటన ది. 13-3-2024

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, వి.రుద్రవరం గ్రామ పంచాయతీకి 2024-25వ సం॥మునకు ఈ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు రోజువారి కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 19-3-2024వ తేదీ ఉదయం గం॥ 10.00ల నుండి గం॥ 11.30ని.ల వరకు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం గం॥ 12.30 ని॥లకు అప్పటివరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరుకాలము	ధరావత్తు
1.	రక్షిత మంచినీటి సరఫరా మోటారు ఆపరేటరు	1	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	పారిశుధ్య నిర్వహణ	1	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
3.	ఎలక్ట్రీషియన్	1	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం
4.	పైపులైనులు రిపేర్లు మరియు పంపుల రిపేర్లు	1	ది.01:04:2024 నుండి 31:03:2025 వరకు	రూ.1,000లు లేదా తత్సమానమైన హామీ పత్రం

నోటు : సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును.

సం/- యనిగళ్ళ రామకృష్ణ ప్రసాద్, సర్పంచ్, వి.రుద్రవరం
సం/- యార్లగడ్డ శివరామప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, వి.రుద్రవరం

కరెంట్ పోల్ ఎక్కిన జనసేన కార్యకర్త !

చాకచాక్యంగా కిందకు దించిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వైసీపీ నేతలు బెదిరింపులతో జనసేన కార్యకర్త కరెంట్ పోల్ ఎక్కిన ఘటన విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మొఘల్‌రాజ్‌పురంకు చెందిన కోటేశ్వరరావు జనసేన పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. గుర్తుతెలియని వైసీపీ నేతలు ఇంటికి వచ్చి తనను బెదిరించారని మన స్థాపంతో మొఘల్‌రాజ్‌పురంలోని మధుగార్డన్స్ సమీపంలోని కరెంట్ పోల్ ఎక్కాడు. బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న మాచవరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చాకచాక్యంగా మాట్లాడి అతనిని కిందుకు దింపాడు. ఈమేరకు పోలీసులు విచారిస్తున్నారు.

15న కృష్ణా జలాల కోసం సీపీఐ నిరసన దీక్ష

విశాలాంధ్ర-ఏ.కొండూరు : కృష్ణా జలాలను మంచినీటి పైపు లైన్ ద్వారా సరఫరా చేయాలని డయాలసిస్ తో నిమిత్తం లేకుండా కిడ్నీ బాధితులందరికీ రూ.10 వేల పింఛన్ ఇవ్వాలని కోరుతూ... ఎ.కొండూరు మండల తాశీల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 15వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనుందని సీపీఐ ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎ.కొండూరు మండలంలోని 21 గ్రామ పంచాయితీలు శివారు ప్రాంతాలైన తండాల ప్రజలు కిడ్నీ వ్యాధి సోకి విలవిల లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ అధిక శాతం ఉండడంతో గుక్కెడు రక్షిత మంచినీటి కోసం చకోర పక్షుల్లా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధి బారిన పడి వివిధ రకాల సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శాశ్వత కృష్ణా జలాల సరఫరా, పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతం చేసి కిడ్నీ వ్యాధితో చనిపోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, డయాలసిస్ సెంటర్‌లలో శాశ్వత వైద్యులను నియమించాలని, కిడ్నీ వ్యాధితో చనిపోయిన ప్రతి కుటుంబానికి రెండున్నర ఎకరాల సాగుభూమి ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.



విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

లౌకిక స్వేచ్ఛను హరిస్తున్న మోదీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాజ్యాంగం కల్పించిన లౌకిక స్వేచ్ఛను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హరుస్తున్నారని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో ప్రజల భావప్రకటన స్వేచ్ఛను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హరిస్తున్నారని మండిపడ్డారు. సిటిజన్ షిప్ అమెండ్మెంట్ యాక్ట్(సీఏఏ) అమలును ఖండిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ వన్ టౌన్ పంజా సెంటర్‌లో నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు . అయితే ఈ నిరసన కు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు, దోనేపూడి కాశీనాథులు మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, లౌకిక వ్యవస్థ స్ఫూర్తిని తుంగలో తొక్కి పౌరసత్వ సవరణ చట్టం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. మతం పేరుతో ప్రజల మధ్య కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిచ్చు పెడుతోందన్నారు. తక్షణమే సీఏఏ అమలును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. బీజేపీ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన, పరోక్షంగా మద్దతు ఇస్తున్న వైసీపీ పునరాలోచన చేయాలన్నారు. విజయవాడ నగరంలో ప్రజలు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును జగన్ ప్రభుత్వం హరిస్తోందన్నారు. సెక్షన్ 30 తమకు మాత్రమే వర్తిస్తుందా? అధికార పార్టీకి వర్తించదా? అని నిలదీశారు. ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు కమ్యూనిస్టులు అండగా నిలుస్తారని చెప్పారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రానున్న సాధారణ ఎన్నికలను నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో ఎన్నికల నిర్వాహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నవీకరణ, వివిధ ఫార్మ్‌ల పరిష్కారం, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్స్ గుర్తింపు ప్రక్రియ, పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల వ్యయ పరిశీలన తదితర అంశాలపై కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో వైసీపీ నుంచి ఆంజనేయరెడ్డి, టీడీపీ నుంచి రామయ్య, సీపీఎం నుంచి డీవీ.కృష్ణ, కాంగ్రెస్ నుంచి కిరణ్, బీజేపీ నుంచి కరీం, ఆప్ నుంచి కే.పరమేశ్వరరావు, బీఎస్పీ నుంచి వినోద్‌కుమార్, ఎలక్షన్ సెల్ సూపరిన్‌టెండెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పర్యావరణం, జీవ వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత

పర్యావరణం, జీవ వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరానికి చెందిన చిత్రకారుడు స్ఫూర్తి శ్రీనివాస్ పిచ్చుకను చేసుకుందామా మచ్చిక అనే నినాదంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంసస్కృతిక వేదిక సంస్థల సహకారంతో జాయితీ స్థాయిలో నిర్వహిస్తున్న సేవ్ స్పారో ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్‌ను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిచ్చుకల మనుగడకు కొన్నేళ్లుగా స్ఫూర్తి శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఫోరంఫర్ ఆర్టిస్ట్స్ ఉమెన వింగ్ ఆన్‌చార్జి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రావణ్‌కుమార్, బృంద సభ్యులు లక్ష్మిప్రియంక పాల్గొన్నారు.

మహిళలకు 'మొల్లమాంబ' ఆదర్శం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తెలుగులో మొదటి కవియిత్రి అత్తూరి మొల్లమాంబ భావితరాలకు, మహిళలకు ఆదర్శనీయమని నగర మేయర్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన ఆమె జయంతి వేడకలో పాల్గొన్న మేయర్ మొల్లబాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషలో మొదటి కవియిత్రిగా నిలిచిన అత్తూరి మొల్లమాంబ ఎంతో స్ఫూర్తిదాయకమని, సంపూర్ణ రామాయణాన్ని తెలుగులో మనకు అందించిన మహానుభావురాలని కొనియాడారు. అడిషనల్ కమిషనర్ ఎ.మహేష్, మేనేజర్ శ్రీనివాస్, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో..

తెలుగు మొదటి కవయిత్రి ఆత్తూరి మొల్లాంబ జయంతి వేడుకలు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇన్‌చార్జి బీసీ సంక్షేమ అధికారి కిరణ్మయి, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మహిళలు ఏ రంగంలో అయినా రాణించగలరని నిరూపించుకుంటున్నారని వారని ఇంకా ప్రోత్సహిస్తే చరిత్ర సృష్టిస్తారని రైల్వే చీఫ్ మెడికల్ సూపర్‌డెంట్ డాక్టర్ సౌరీ బాల తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో నేడు రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలని హక్కులతో పాటు విధులకు కూడా సమ ప్రాధాన్యత ఇస్తూ రైల్వే ల ప్రగతిలో భాగస్వాములు కావాలని అన్నారు.అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ యడ్ల నాగేంద్రబాబు మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పట్ల ఎంప్లాయిస్ సంఘ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అధ్యక్ష కార్యదర్శులు ఆమంచి వెంకటేశ్వరావు,ఆకుల రాఘవేంద్ర లు మాట్లాడుతూ మెకానికల్, ఇంజనీరింగ్ వంటి కష్టతరమైన డిపార్ట్మెంట్లో పనిచేసే మహిళా కార్మికులకు సౌకర్యాలు వసతులు ఏర్పాట్లకు ముందంజలో ఉంటుందని అన్నారు. అనంతరం పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించి శమంతకమణి కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్లు రమేష్, డేగల శీను , ఇంజనీరింగ్ బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాసరావు, మెడికల్ బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాసరావు సిఅండ్ డబ్ల్యు బ్రాంచ్ కార్యదర్శి కర్నూల్ సుకుమార్ ,దాస్ ,టికెట్ చెకింగ్ బ్రాంచ్ కార్యదర్శి బాలాజీ, ఇంజనీరింగ్ బ్రాంచ్ చైర్మన్ కొయ్య రమణారెడ్డి, రాఘవులు, పాల్గొన్నారు.

రూ.43 లక్షలతో సచివాలయం భవన నిర్మాణం

విశాలాంధ్ర- కంచికచర్ల: మండలంలోని కుటికెట్ పాడు గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.43 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా గ్రామ సచివాలయ భవన నిర్మాణం పూర్తి కాగా ఆ భవనాన్ని బుధ వారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండి తోక జగన్మోహన్ రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చి గ్రామ స్వరాజ్యం సాధించాలన్న గాంధీజీ ఆశయం ముఖ్య మంత్రి వైయస్ జగనన్న ఆలోచనతో సాధ్య మైందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల వ్యవస్థ తోనే పారదర్శక పాలన ప్రభుత్వం ద్వారా పరిష్కారం కావాల్సిన ప్రజల కనీస ఇబ్బందులు, సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు.

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

వన్‌టౌన్‌లో కేంద్ర పోలీసు బంగాల కవాతు : వెస్ట్ ఏసీపీ మురళీకృష్ణరెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రశాంత వాతారణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు విజయవాడ వన్‌టౌన్‌లోని వివిధ ప్రాంతాల్లో బుధవారం కేంద్ర పోలీస్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రథం సెంటర్, అర్జున్‌వీధి, మల్లిఖార్జునపేట, బ్రహ్మణవీధి, కాళేశ్వరరావు మార్కెట్, తదితర ప్రాంతాల్లో పోలీసు దళాలు, వన్‌టౌన్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఏసీపీ మురళికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధులపై కేంద్ర బలగాలు ఆయా ప్రాంతాలపై అవగాహన కల్పించారన్నారు. రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఆత్మస్థైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తదితర ప్రాంతాల్లో కవాతు ప్రదర్శన నిర్వహించామన్నారు. సాయుధ బలగాల వెంట వన్‌టౌన్ సీఐ డీ.దుర్గాశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ టీ.గణేష్, భవానీపురం సీఐ కృష్ణ, ఇబ్రహీపట్నం సీఐ యం.సత్యనారాయణ, ఎస్సైలు, ఎఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా రెంటపల్లి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఎస్ సీ సెల్ కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామానికి చెందిన రెంటపల్లి వెంకటేశ్వరరావు ను నియమిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రెంటపల్లి వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కట్టుబడి తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తీసుకురావటమే ధ్యేయంగా పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. తనను ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం చంద్రబాబు నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు.

గీతాంజలి మృతికి కారకులను శిక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గీతాంజలి మరణానికి కారణమైన తెలుగుదేశం పార్టీ, జనసేన సోషల్ మీడియా కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆసిఫ్ అన్నారు. టీడీపీ, జనసేన సోషల్ మీడియా వేదింపులకు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిన గీతాంజలికి నివాళి అర్పిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వత్తుల ప్రదర్శనను రాజాకుమారి థియేటర్ సెంటర్ వద్ద నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ శ్రేణులు హాజరై గీతాంజలికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ తెనాలికి చెందిన గీతాంజలి తనకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టా ఇచ్చి సొంతింటి కలను నిజం చేసిందని ఆనందాన్ని వ్యక్తం చేసిందన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మీగారు మాట్లాడుతూ గీతాంజలి మరణానికి కారణమైన వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బండి పుణ్యశీల, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, నియోజకవర్గ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు, పార్టీ ముఖ్యనేతలు, మహిళలు పాల్గొన్నారు.

శిరీషకు డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక కానూరులోని ప్రసాద్ వి.పొట్లూరి సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఉద్దగిరి శిరీషకు వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ అమరావతి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇదే కళాశాలలో కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి చందన పర్యవేక్షణలో 'సెన్సిటివ్ ఇంటిటీస్ డెటక్షన్ అండ్ అనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ అప్రోచ్చెసెస్' అనే అంశంపై పరిశోధనకు గాను పీహెచ్.డీ డిగ్రీని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ కే.శివాజీ బాబు, కంప్యూటర్ సైన్సు డిపార్టుమెంం హెడ్ ఎ.జయలక్ష్మి, అధ్యాపక బృందం శిరీషకు అభినందనలు తెలిపారు.

వైయస్సార్ బీమా నగదు పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మృతుల కుటుంబాలకు వైయస్సార్ బీమా పథకం ఆసరాగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణం, చాకలి బజారుకు చెందిన రేపాకుల గోపి అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. ఈ మేరకు ప్రభుత్వం ద్వారా మంజూరైన లక్ష రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో ప్రమాదంలో చనిపోయిన లేదా సహజంగా మరణించిన వారి కుటుంబాలకు ఇంత మొత్తంలో బీమా అందేది కాదని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తక్కువ సమయంలోనే సాయం అందుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు ద్రోహం చేసిన టీడీపీ : సాదం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని బీసీల మద్దతు వైఎస్సార్సీపీ కే అని బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు సాదం భాస్కర్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ అత్యధిక జనాభా ఉన్న నియోజకవర్గాల్లో వారికే సీట్లు కేటాయిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు హర్షణీయమన్నారు. వైఎస్సార్సీపీ బీసీ లకు అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తూ విద్యా సంస్థల అధినేత వంకి పెంచలయ్య నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నగర మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయ నివిధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఎస్సి,ఎస్టీ బీసీ మైనార్టీ లకు అనేక పదవులు ఇచ్చి రాజ్యాధికారం లో భాగస్వామ్యం చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా వర్గాల ప్రజలందరూ జగన్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీసీ లకు ద్రోహం చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనేనన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని పదవులు పొందాలంటే మళ్ళీ జగన్ ను సీఎం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చేస్తాం : సీఐ

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామని మైలవరం సీఐ కె. కిషోర్‌బాబు అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో అన్నేరావుపేట, అన్నేరావుపేట తండా, సీతారాంపురం గ్రామాలలో బుధవారం కేంద్ర సాయుధ బలగాలు మరియు పోలీస్ సిబ్బందితో సీఐ కిషోర్‌బాబు, రెడ్డిగూడెం ఎస్సై గోవింద్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లలో నమ్మకం కలిగించటానికి, ప్రశాంతమైన వాతావరణం కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధబలగాలు పాల్గొన్నాయి.

ఘనంగా పోషణ పక్వాడ పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమం సి డీ పి ఓ. జె. లక్ష్మి భార్గవి మరియు అంగన్వాడీ సూపర్ వైజర్ ఉషా రాణి ఆధ్వర్యంలో బుధవారం గ్రామం లోని 12 వ అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.మిల్క్ నట్స్ ప్రాముఖ్యత గురించి. గర్భిణీ ల కు బాలింతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు అంగన్వాడీ కార్యకర్తలు.ఎం ఎస్ కె. సరిత అంగన్వాడీ ఆయాలు పిల్లల తల్లులు పాల్గొన్నారు. అలాగే పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రక్షోత్సవాలు మండల యుస్పిరేషన్ బ్లాక్ స్పెషల్ ఆఫీసర్ మోహన్ సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, మిల్ నట్స్ ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ ఉషారాణి హెల్త్ సిబ్బంది, ఎంఎస్కేలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదు : సీఐ

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం మోడల్ కాలనీ, గొట్టుముక్కల, పరిటాల, నక్కలంపేట గ్రామాలలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పారా మిలటరీ దళాలు మరియు పోలీస్ సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సార్వత్రిక ఎన్నికలు ప్రతి గ్రామంలోనూ చాలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలని అందుకు ప్రజలు పోలీసుల కు సహకరించాలని కోరారు. గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక మైన గ్రామాలను గుర్తించడం జరిగిందని, గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిపై బైండవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద పోలీస్ నిఘా ఉంటుందని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని, అలజడులు సృష్టించేవారిని గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం,ఎస్సై 2 హైమావతి, వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మి ఖుదు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కనుమూరి వెంకటేశ్వరరావు, తండ్రి. రాఘవులు, మధురా నగర్, విజయవాడ వారి తరపున లీగల్ ప్రకటన. నా క్లయింటు కనుమూరి వెంకటేశ్వరావు ది.12-3-2024న పోరంకి గ్రామం నివాసి అయిన ఉయ్యూరి దుష్యంత్, తండ్రి. నారాయణ గారి ఆస్తిని కొనుటకు నిర్ణయించుకున్నారు. సదరు ఆస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజులు 2019లో పోయినవి. దరిమిలా వారు డాక్యుమెంట్స్ నకలు తీసుకుని ది.25-09-2023న ఉయ్యూరు దుష్యంత్ గారు వారి తండ్రి గారు వద్ద నుండి సదరు ఆస్తిని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకొనినారు. షెడ్యూలు: కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన పెదపులిపాక గ్రామ ఆర్.ఎస్.నెం.208/1, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థచే ఫైల్ నెం. ఆర్.సి.-సి8893/2007రు దాఖలా ఎల్.పి.నెం. 45/2007రుగా అప్రూవల్ కాబడిన ప్లాను దాఖలా శ్రీసాయిరామ్ రెసిడెన్సీలోని ఫ్లాట్ నెం.1రు దాఖలా చ.గ.170.60లు లో ఉత్తరం వైపు చ.గ.70-60లు స్థలము, సదరు స్థలములోని గ్రౌండ్ మరియు ఫస్టు ఫ్లోరుగా గల ఆర్‌సిసి దాబా (డూప్లెక్స్) కట్టడములకు హద్దులు: తూర్పు: అ.40.0లు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.1రు పార్టు దాఖలా ఆస్తి, పడమర: ఇతరుల ఆస్తి, ఉత్తరం: ఆర్.సర్వే నెం.208/1రు దాఖలా ఆస్తి. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.70-60లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. దాబా (డూప్లెక్స్)ను యావత్తు యాజమెంట్ హక్కులతో సహా. కావున సదరు ఆస్తిపై ఎవరికైనను అభ్యంతరములు వున్నచో ప్రకటన తేదీ నుండి 7 రోజులలో క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

డి.వి. ప్రసాద్, అడ్వకేట్
మధురానగర్, విజయవాడ
సెల్: 9866204872

మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ విజయవాడ

O.S. No.47/2021

Between:

పసుపులేటి వెంకటరామలక్ష్మి నరసింహరాజా ... వాది

మరియు

పద్దీబోయిన వెంకట నారాయణ మరియు వగైరాలు .. ప్రతివాదులు

To,

2. వల్లా గోపీచంద్, వేంకటగిరి, జూబిలీ హిల్స్, సాయి కిరణ్ హైస్కూల్ దగ్గర, హైదరాబాద్-500045, తెలంగాణ

3. సింగనపల్లి సతీబాబు, #2-210, గంగానమ్మ వీధి, పోరంకి-521137, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

4. నిమ్మగడ్డ వంశీకృష్ణ, #2-56, రామాలయం దగ్గర, జక్కంపూడి- 521228, విజయవాడ రూరల్ మండల్, NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ దావాలో పలుమార్లు సమన్లు పంపినప్పటికిన్ని మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు కానందున మీరు ది: 15-03-2024వ తేదీన ఉదయం గం. 10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షంగా తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీ మదిరి శ్యామల రావు,
శ్రీమతి నూకతోటి ప్రమీల,
అడ్వొకేట్లు, విజయవాడ

విజయవాడ : 13-03-2024

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

RELIGARE HOME LOANS

రిజిస్టర్డ్ ఆఫీస్ :1407 వద్ద 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్ 43, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019.
కార్పొరేట్ఆఫీస్ :8వ అంతస్తు, మ్యాక్స్‌హౌస్, బ్లాక్‌ఎ, దా.ఝూమార్గ్, ఓఖ్లా ఫేజ్3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020.
CIN No: U74899DL1993PLC054259, website: www.rellgarehomeloans.com

వేలం/అమ్మకపు ప్రకటన

సర్ఫేసీ చట్టం 2002 సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి ఈక్రింది పట్టికలో పేర్కొన్న విధంగా జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజులలో గా బ్యాంకునకు బకాయి పడిన రుణ మొత్తాలను చెల్లించడంలో కింద ప్రస్తావించిన రుణగ్రహీత విఫలమైనందున ఎం/ఎస్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకమీదట "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" గా పిలువబడేది) కు తాకట్టు పెట్టబడిన స్థిర ఆస్తులను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసీ చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధనలు 8(6) & 9 కింద ఇ-వేలం విక్రయం నిర్వహించేందుకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 నిబంధన 8(1) నిబంధనలు మరియు సర్ఫేసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) యొక్క నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి ఈ కింద ప్రస్తావించిన తాకట్టుపెట్టబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఆ తరువాత కూడా బ్యాంకునకు కింద పేర్కొన్నట్లుగా రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైనందున బ్యాంకు అధీకృత అధికారి షెడ్యూల్డ్ ఆస్తి/లు ను 'ఎక్కడ ఉన్నది అలాగే', 'ఏమున్నది అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై ఈ కింద పేర్కొన్న నియమ నిబంధనలపై ఉద్దేశిత కొనుగోలు దారులనుండి కింద ప్రస్తావించిన ఆస్తి/లు కొరకు 'బిడ్స్ ఆహ్వానించుట కమ్ వేలం' ప్రక్రియలో విక్రయించాలని నిర్ణయించడమైనది.

రుణగ్రహీత (లు) పేరు & చిరునామా	నోటీసు తేదీ మరియు స్వాధీనత తేదీ	రిజర్వు ధర / ఇఎండి
1.సాధు వెంకట శ్రీధర్ తండ్రి వెంకటసుబ్బారావు మరియు వసుంధర ఎం తండ్రి రావు మల్లికార్జున మాజేటి ఇద్దరి నివాస చిరునామా: డి.నం.1-4-74/3 ఎఫ్ అరవింద స్ట్రీట్, విద్యాధరపురం, విజయవాడ అర్బన్, కామకోటినగర్, కృష్ణా విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 మరియు డి.నం. 1-4-74/34, అరవిందరావు రోడ్డు, విద్యాధరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 నందు కూడా. హామీగా ఉన్న బకాయి మొత్తం (రూ.లలో):- 18.11.2022 నాటికి రూ.14,68,273.53/- (పద్నాలుగు లక్షల అరవైఎనిమిది వేల రెండువందల డెబ్బైమూడు రూపాయల యాభైమూడు పైసలు మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & వ్యయాలు.	సర్ఫేసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద జారీచేసినద నోటీసు తేదీ: 21.11.2022 మరియు అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ: 27.02.2024	రూ.30,46,000/- / రూ.3,04,600/-

ఆస్తి వివరాలు: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, ఎస్ఎస్ఎస్ కాలనీ, డోర్‌నం.3-19 దగ్గర, సాయి ఎన్‌క్లేవ్, ఆర్.ఎస్.నం.89/1లో 21 చదరపుఅడుగుల పార్కింగ్ ఏరియా, 149 చదరపు అడుగుల ఉమ్మడి ప్రదేశం, 746.60 చదరపు అడుగుల ఫ్లింత్ ఏరియాతో 940చదరపు అడుగుల కొలతతో మూడవ అంతస్తు, ఫ్లాట్‌నం. 306 ఆధారంగాఉన్న ఆస్తి యావత్తు. హద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్ & లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై.

ఆస్తి తనిఖీ: 19.04.2024 ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గం.లు.
బిడ్ సమర్పణకు చివరితేదీ: 22.04.2024, సాయంత్రం 5.00 గం.ల వరకు.
ఇ-వేలం తేదీ: 23.04.2024 ఉదయం 11.00 గం.లనుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రతిసారి 5నిమిషాల పొడిగింపుతో.

విక్రయం యొక్క నియమ నిబంధనలు :

1) పై ఆస్తి యొక్క పూర్తి వివరములు అధీకృత అధికారి వద్ద అందుబాటులో ఉన్నవి. ఆస్తులు/పత్రాలను అధీకృత అధికారితో తేదీ మరియు సమయం నిర్ధారించుకున్న తర్వాత తనిఖీ చేసుకోవచ్చును. 2) ఇ-వేలం ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.68, గుర్గావ్, హర్యానా, పిన్-122003 ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. 3) ఉద్దేశిత బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికిముందుగా చెల్లుబాటయ్యే ఇ-మెయిల్ ఐడీ కలిగియుండాలి మరియు www.bankeauctions.com నందు తమ పేర్లను నమోదుచేసుకుని ఎం/ఎస్. సి- ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌నుంచి యూజర్ ఐడీ, పాస్వర్డ్ పొందాలి. 4) ఉద్దేశిత బిడ్డర్లు ఎం/ఎస్. సి- ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌నుంచి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. (సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ ధరణీకృష్ణ, మొబైల్ నం.:919948182222, Delhi@c1india.com లేదా Support@bankeauctions.com, హెల్ప్‌లైన్ నం:7291981124,25,26)) 5) ఉద్దేశిత బిడ్డర్లు ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి)ని ఎలక్ట్రానిక్ మోడ్/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ఫండ్ ద్వారా కరెంట్ ఎకౌంట్ నం.: 15280200004845 బ్యాంకుపేరు: ఫెడరల్ బ్యాంక్, లబ్దిదారుపేరు : రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: FDRL0001528 కు బదిలీ చేయవలెను. ఇఎండి చెల్లింపు చెక్/డిమాండ్‌డ్రాఫ్ట్ ద్వారా అంగీకరించబడదని దయచేసి గమనించగలరు. 6) రిజర్వు ధరకు తక్కువగా ఉన్న/ఇఎం మొత్తం లేని బిడ్లు అంగీకరించబడవు. బిడ్డర్లు తమ తదుపరి బిడ్ మొత్తాన్ని లాట్‌కు రూ.5000 గుణిజాలలో పెంచుకోవచ్చును. 7) విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో 25% (ఇఎండి సహా) మొత్తాన్ని ఢిల్లీలో చెల్లుబాటయ్యేలా "ఎం/ఎస్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్" పేరుతో తీసిన డిమాండ్ డ్రాఫ్ట్/చెక్ ద్వారా అదే రోజున డిపాజిట్ చేయవలెను. మరియు మిగిలిన మొత్తాన్ని బ్యాంకు విక్రయాన్ని ధ్రువపరిచిన 15 రోజులలో విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. ఉద్దేశిత బిడ్డరు చెల్లించిన ఇఎండి అలాగే విక్రయ ధరపై వడ్డీ చెల్లింపబడదు. విజయవంతమైన బిడ్డర్ విక్రయ నిబంధనలను అనుసరించడంలో విఫలమైనా లేదా ఏదైనా తప్పులకు పాల్పడినా ఇఎండి లేదా విక్రయ ధరలో 25% ను "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" ద్వారా జప్తు చేయబడును. 8) విజయవంతమైన బిడ్డర్ 'విక్రయ సర్టిఫికెట్' రిజిస్ట్రేషన్ కొరకు మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఏదైనా ఇతర అథారిటీలకు చట్టబద్ధ బకాయిలు/పన్నులు/ బిల్లులు మొదలైనవి మరియు స్టాంప్ డ్యూటీకి చెల్లించాల్సిన ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవాటితో సహా అన్ని ఖర్చులను భరించవలెను. 9) ఆఫర్ చేయబడిన ఆస్తి లేదా ఏదైనా ఇతర బకాయిలు అనగా.. నీరు/విద్యుత్ బకాయిలు, ఆస్తి పన్ను లేదా ఇతర ఛార్జీలు ఏవైనా ఉంటే వాటికి సంబంధించి ఏదైనా అథారిటీ నుండి లేదా ఏదైనా ఇతర చట్టం కింద ఏదైనా అనుమతి/ఎన్‌ఓసి తీసుకొనుటకు బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. 10) విక్రయానికి పెట్టిన స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ ఫీజు సహా ఏవైనా చెల్లించాల్సినవి, బకాయిలు, పన్నులు, వ్యాట్, టీడీఎస్ ఛార్జీలు లేదా ఇతరత్రా ఏవైనా కొనుగోలుదారు మాత్రమే భరించవలెను. 11) బిడ్డర్లు ఆస్తిపై ఛార్జీలు/రుణ భారాలు/చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి వివేకవంతమైన విచారణలు చేయాలి మరియు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి యొక్క టైటిల్, పరిధి, నాణ్యత గురించి తెలుసుకుని సంతృప్తి చెందాలి. ఆన్‌లైన్ బిడ్‌ను సమర్పించిన తర్వాత ఛార్జీలు, ఆస్తిపై భారాలు మరియు ఏదైనా ఇతర విషయాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 12) ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే విక్రయం యొక్క ఏదైనా నిబంధనలు మార్చడానికి లేదా ఎటువంటి కారణం తెలపకుండా విక్రయం యొక్క ఏదైనా లేదా అన్ని ఆఫర్లు/బిడ్లు ఆమోదించే లేదా తిరస్కరించే లేదా విక్రయం వాయిదా/రద్దు చేసే సంపూర్ణ అధికారమును అధీకృత అధికారి కలిగియున్నారు. 13) "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" కు తెలిసిన అత్యుత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" మినహాయించి అమ్మకానికి పెట్టిన ఆస్తులపై ఎటువంటి రుణభారాలు లేవు. ఆసక్తిగల వ్యక్తులు/పార్టీలు తమ సొంత పరిజ్ఞానంతో ఆస్తులపై అంచనా వేసుకొని సంతృప్తి చెందవలెను. పైన తెలిపిన ఆస్తుల యొక్క యోగ్యత/దస్తావేజులకు సంబంధించి బ్యాంకు ఏ రూపంలో హామీ ఇవ్వజాలదు లేదా ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు.
ఏదైనా ఇతర సమాచారం కొరకు సంప్రదించునది: 18001039711/18602664111/ 18003099711, ఇ-మెయిల్: customerservice@rellgare.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 నిబంధన 6(2), 8(6) & 9(1) కింద 30 రోజుల చట్టబద్ధ నోటీసు

వేలానికి ముందుగా తాజా పరిచిన వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులతోపాటు పైన ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెనని ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు తెలపడమైనది. విఫలమైన పక్షంలో పైన తెలిపిన విధముగా తనఖాపెట్టబడిన ఆస్తి వేలం వేయబడును. మరియు ఇంకనూ ఏదైనా బకాయి మిగిలి ఉన్నట్లయితే వడ్డీ/వ్యయం తోపాటుగా వసూలు చేయబడును. వేలం కోసం నిర్ణయించిన తేదీలో వేలం విక్రయానికి బిడ్ అందని పక్షంలో, ఎవరైనా కాబోయే కొనుగోలుదారుకు పైన నిర్ణయించిన రిజర్వ్ ధరపై లేదా అంతకంటే ఎక్కువకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని విక్రయించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు స్వేచ్ఛ ఉంటుంది. తనఖాపెట్టిన ఆస్తిని స్వాధీనపర్చుకునే సమయంలో తయారుచేసిన పంచనామా/ఇన్వెంటరీ నివేదిక ప్రకారం తిరిగి స్వాధీనంచేసుకున్న ఆస్తిలో ఏదైనా గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులు ఉన్నట్లయితే వాటన్నింటినీ ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు మార్చవలెనని/తొలగించవలెనని ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు పిలుపునివ్వడమైనది. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులను బదిలీ చేయడంలో విఫలమైతే కంపెనీ వాటిని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల రిస్క్, బాధ్యతలు & ఖర్చుల వద్ద 'ఎక్కడ ఉన్నది అలాగే', 'ఏమున్నది అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై తీసివేయడానికి/సిఫ్ట్ చేయడానికి/పారవేయడానికి నిర్బంధించబడుతుంది. ఈ విషయంలో ఏ పార్టీ లేవనెత్తిన క్లెయిమ్‌కు కంపెనీ బాధ్యత వహించదు.

తేదీ : 14.03.2024
ప్రదేశము : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
ఎం/ఎస్. రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

మానసిక చైతన్యానికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రభుత్వ కార్యాలయాలలో, గృహాలలో నిరంతరం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళా ఉద్యోగులలో మానసిక చైతన్యం నింపేందుకు క్రీడలు ఒక దివ్య ఔషధంలా షధంలా ఉపకరిస్తాయని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా మహిళా ఉద్యోగుల కోసం రెండు రోజులపాటు నిర్వహిస్తున్న క్రీడల పోటీలు బుధవారం గాంధీ నగర్ లోని ఎన్జీవో హెూం లో ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే పని ఒత్తిడి కారణంగా మహిళలు తీవ్రమైన ఒత్తిడితో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి సందర్భాలలో వారికి తగిన వ్యాయామం చేసుకునే సమయం కూడా ఉండదన్నారు. ఏడాదిలో చాలా సందర్భాలలో సమయానికి ఆహారం కూడా తీసుకోలేని పరిస్థితిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలను ఎంతో చిత్తశుద్ధితో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎన్నో ఆందోళన కార్యక్రమాలలో మహిళా ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్నారు. అటువంటి మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించే క్రీడల పోటీలలో పాల్గొనడం ద్వారా మహిళా ఉద్యోగులు ఒక ఏడాదికి సరిపడే మానసిక చైతన్యాన్ని పొందగలుగుతారన్నారు. ఒకరకంగా చెప్పాలంటే మహిళా ఉద్యోగులకు ఇది ఒక పండుగ లాంటిదన్నారు.మహిళా ఉద్యోగుల హక్కులు, సంరక్షణ, వారికి అవసరమైన ప్రత్యేక సౌకర్యాల విషయంలో ఎన్జీవో సంఘం ఎన్నో పోరాటాల ద్వారా కొన్ని హక్కులు సాధించుకోగలిగామన్నారు. ప్రధానంగా మహిళా ఉద్యోగులకు పురుష ఉద్యోగుల కంటే అదనంగా ఐదు రోజులు సెలవు పెంపు, గతంలో ప్రసూతి సెలవులు ఆరు నెలలు మాత్రమే ఉండగా పిల్లల సంరక్షణ కోసం మరొక ఆరు నెలల సెలవులను అదనంగా ప్రభుత్వం నుంచి పొందగలిగామన్నారు. ఈ ఆరు నెలల సెలవులను మహిళా ఉద్యోగి తన సంతానానికి 18 సంవత్సరాల వయసు వచ్చేలోపు ఎప్పుడైనా వినియోగించుకునేలా అవకాశం ఉందన్నారు.మహిళా ఉద్యోగుల కోసం వారు పనిచేస్తున్న కార్యాలయాల్లో స్వేచ్ఛాయుత వాతావరణం,భోజనం కోసం ప్రత్యేకంగా గది కేటాయింపు, ప్రత్యేక విశ్రాంతి మందిర సౌకర్యం, తోటి ఉద్యోగుల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంపూర్ణ సంరక్షణలో విధులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు కూడా ఎన్జీవో సంఘం పోరాడి సాధించింద న్నారు. వీటితో పాటుగా మహిళా ఉద్యోగులకు దురదృష్టవశాత్తు గర్భ విచ్ఛిత్తి జరిగిన సందర్భాలలో 42 రోజులపాటు వేతనంతో కూడిన సెలవులు పొందేలా ఎన్జీవో సంఘం ఆందోళనతోనే సాధ్యమైందన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యల పట్ల ఎన్జీవో సంఘం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి ఉద్యోగ బాధ్యతల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో అధ్యయనం చేస్తోందన్నారు.తనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పోరాటాల ద్వారా వారి సమస్యలను సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందన్నారు.ఏపీ ఎన్జీవో సంఘ మహిళా విభాగం చైర్ పర్సన్ వి.నిర్మలా కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఉదారంగా ఆలోచించి ప్రభుత్వం తమ అపరిష్కృత సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. వైద్య విభాగంలో అవుట్సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది మహిళా ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన గుర్తించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.సభా కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులకు మెమరీ గేమ్స్, క్యారమ్స్ (డబుల్స్),చదరంగం, అంత్యక్షరి అంశాలలో నిర్వహించిన పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువారం జరిగే పోటీల అనంతరం బహుమతి ప్రదాన కార్యక్రమం ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో ఏపీ ఎన్జీవో క్యాపిటల్ సిటీ ప్రెసిడెంట్ నాగభూషణం,కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, క్యాపిటల్ సిటీ చైర్ పర్సన్ ఎన్ రత్నమాల,మహిళా విభాగం కన్వీనర్ పి. మాధవి,కోశాధికారి శివలీల,నగర సంయుక్త కార్యదర్శి విజయశ్రీ, ఎన్.ఈ.సి. మెంబర్ వి.శాంతిశ్రీ, ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహిళా విభాగం కో కన్వీనర్ వివి లలితాంబిక, తదితరులతోపాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మహిళల్లో విటమిన్ డి లోపం

విశాలాంధ్ర-విజయవాడ: భారతీయ మహిళల్లో 90 శాతం మంది విటమిన్ డి లోపం, ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారని హైదరాబాద్ అపోలో క్లినిక్ కి చెందిన కన్సల్టెంట్ ఆర్థోపెడిషియన్ డాక్టర్ సిద్ధార్థ్ పొట్లూరి చెప్పారు. ఈ మేరకు నగరంలో జరిగిన ఒక ప్రత్యేక వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ తాత్కాలిక నొప్పి ఉపశమన పరిష్కారాలను మహిళలు ఆశ్రయిస్తూ, పునరావృత ఎముకల నొప్పిని సాధారణంగా చూస్తున్నారన్నారు. దాని మూల కారణమైన విటమిన్ డి లోపాన్ని గుర్తించడంలో విఫలమవుతున్నారన్నారు. 2023లో పరీక్షించబడిన 52,754 పట్టణ స్త్రీలలో, 80 శాతం విటమిన్ డి లోపంతో ఉన్నారన్నారు. విటమిన్ డి లోపం వల్ల ఎముకల ఆరోగ్యం దెబ్బతింటుందని, తీవ్రమైన ఎముకల నొప్పి , ఎముకల పగుళ్లకు కారణమవుతుందని తెలిపారు. భారతదేశంలోని స్త్రీలు తరచుగా ఎముకల ఆరోగ్యం విస్మరిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. 2023లో హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్‌తో కలిసి అపోలో డయాగ్నోస్టిక్స్ నిర్వహించిన విటమిన్ డి పరీక్షా శిబిరాల రికార్డులు భారతదేశంలోని సుమారు 80 శాతం పట్టణ మహిళల్లో విటమిన్ డి స్థాయిలు తక్కువగా ఉన్నాయని వెల్లడైందన్నారు. 2023లో జరిగిన మామ్స్‌ప్రెస్సో అధ్యయనంలో 87 శాతం మంది స్త్రీలు ఒళ్ళు నొప్పులతో బాధపడుతున్నారని, ఒళ్ళు నొప్పులు, ఎముకల ఆరోగ్యం బలహీనంగా ఉండటం మధ్య సంబంధం గురించి వారికి తెలియదని తాత్కాలిక నొప్పి ఉపశమనం వైపు వారు మొగ్గు చూపుతున్నారని వెల్లడించిందన్నారు. "విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి కావాలంటే మన శరీరంలో కనీసం 40 శాతం సూర్యరశ్మి పొందేలా దుస్తులు ధరించటం తో పాటుగా కనీసం 20 నిమిషాలు ప్రతిరోజూ సూర్యరశ్మి ఒంటిపై పడేలా చూసుకోవాలన్నారు. భారతీయ స్త్రీలు ఈ సూర్యరశ్మిని రోజువారీ ప్రాతిపదికన పొందలేరని, ఇది విటమిన్ డి లోపం ఎముకల నొప్పికి దారితీస్తుందన్నారు. మహిళలు తమ కాళ్ళ నొప్పి తగ్గించుకోవటం కోసం తాత్కాలిక అనాల్జెసిక్స్‌పై ఆధారపడుతున్నారని చెప్పారు. విటమిన్ డి లోపం సమస్యను మాత్రం పరిష్కరించలేక పోతున్నారన్నారు. విటమిన్ డి లోపం సంభవించకుండా నిరోధించడానికి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వారు విటమిన్ డి కాల్షియంతో కూడిన పోషకాహార సప్లిమెంట్లను తీసుకోవాలని సూచించారు.

వేసవి ప్రచారాన్ని ప్రారంభించిన టాటా గ్లూకో ప్లస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా ఎనర్జయిజింగ్ భాగస్వామి అయిన టాటా గ్లూకో ప్లస్ భారతదేశంలోని ఫుట్‌బాల్ ప్రేమికులకు అర్జెంటీనాను ఎలాంటి ఖర్చు లేకుండా సందర్శించే అవకాశం కల్పిస్తూ తన కొత్త సీజన్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది చివర్లో లియోనెల్ మెస్సీ, ఏంజెల్ డి మారియా, జూలియన్ అల్వారెజ్, ఎంజో ఫెర్నాండెజ్ వంటి స్టార్ ప్లేయర్‌లను కలిగి ఉన్న వరల్డ్ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా, ప్రత్యక్షంగా ఆడనున్న మ్యాచ్ ను అర్జెంటీనాలో వీక్షించే అద్భుతమైన అవకాశం విజేతలకు లభిస్తుంది. ఏదైనా టాటా గ్లూకో ప్లస్ ఉత్పత్తిని కొనుగోలు చేసి ప్యాక్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ అవకాశాన్ని పొందవచ్చు.

భారతదేశంలోకి సెన్‌హైజర్ అసెంటమ్, అసెంటమ్ ప్లస్ హెడ్‌ఫోన్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆడియో ఎక్సలెన్స్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, సెన్‌హైజర్ భారతదేశంలో తన తాజా అద్భుతాలు, అసెంటమ్ వైర్‌లెస్, అసెంటమ్ ప్లస్ హెడ్‌ఫోన్ల విక్రయాలను ప్రారంభించామని అధికారికంగా ప్రకటించింది. రూ.12,990, రూ.15,990 అత్యుత్తమ మేటి ధరల్లో విక్రయాలకు ఇవి అందుబాటులో ఉన్నాయి. ఈ అత్యాధునిక హెడ్‌ఫోన్‌లు ఇప్పుడు అధికారిక సెన్‌హైజర్ వెబ్‌షాప్ తో పాటు, అమెజాన్ డాట్ ఇన్ లో నలుపు, తెలుపు రంగు వేరియంట్‌లలో అందుబాటులో ఉన్నాయి.

శ్యామ్‌సంగ్ నుంచి ఏఐ ఎకోబబుల్ ఆటోమేటిక్ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్యామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఎకోబబుల్ పూర్తి ఆటోమేటిక్ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌ల యొక్క కొత్త శ్రేణిని ఆవిష్కరించింది. ఈ కొత్త శ్రేణి వాషింగ్ మెషీన్‌లు 11 కిలోల విభాగంలో ఏఐ వాష్, క్యూ-డ్రైవ్, ఆటో డిస్పెన్స్ వంటి అధునాతన ఫీచర్‌లతో వచ్చిన మొదటి ఉత్పత్తి. ఇవి లాండ్రీని 50 శాతం వేగంగా చేయడానికి, 45.5 శాతం మెరుగైన ఫాబ్రిక్ సంరక్షణను అందిస్తూ, 70 శాతం ఎక్కువ సమర్థవంతమైనవి. క్విక్ డ్రైవ్ వాష్ సమయాన్ని 50 శాతం వరకు తగ్గిస్తుంది. నీరు, శక్తిని ఆదా చేయడం ద్వారా మెరుగైన పనితీరు, స్థిరత్వానికి దోహదపడుతుంది. కొత్త శ్రేణి ఆటో డిస్పెన్స్, ఏఐ వాష్‌ను కలిగి ఉంది.

నథింగ్ ఫోన్ (2ఏ) కు సేల్స్ ఆరంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: లండన్ కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ ఆ ఫోన్ (2ఏ) ఇప్పుడు ఫ్లిప్ కార్ట్, క్రోమా, విజయ్ సేల్స్ ఇతర ప్రముఖ అవుట్ లెట్స్ లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.మీడియా టెక్, ఫోన్ (2ఏ) తో సహ-ఇంజనీరింగ్ చేయబడిన డైమెన్సిటీ 7200 ప్రో ప్రాసెసర్ కలిగి ఉండటం సాటిలేని పవర్ సామర్థ్యం మెరుగు వేగాన్ని నిర్ధారిస్తుంది,రామ్ బూస్టర్ టెక్నాలజీతో 20జిబి (12 జి.బిం 8జిబి) రామ్ ద్వారా మెరుగుపరచబడిందన్నారు. దీని 6.7" సరళమైన అమోలెడ్ డిస్ ప్లే 1,300 నిట్స్ యొక్క తీవ్రమైన కాంతితో అద్భుతమైన విజువల్స్ ను తాజా 120హెర్ట్జ్ రేట్ ను అందిస్తుందన్నారు. ఫోన్ (2ఏ) ఫ్లిప్ కార్ట్ క్రోమా, విజయ్ సేల్స్ ఇతర ప్రముఖ అవుట్ లెట్స్ లో బ్లాక్ అండ్ వైట్ రంగుల్లో 8 జిబి/128 జిబి (23,999/-), 8 జిబి/256ద జిబి(25,999/-) 12 12%+దీ%/256జిబి (227,999/-) . 5 5 5 5) . తక్షణమే 2,000/- ఫ్లస్ ఎన్ సీఈఎంఐ ప్రయోజనాలను ఆన్ లైన్ లావాదేవీల్లో పొందుతారన్నారు ఫ్లిప్ కార్ట్ పై అదనంగా,రూ.2,000/- ఎక్స్ ఛేంజ్ ఆఫర్, 8/128 జిబి అతి తక్కువగా రూ. 19,999/- కి లభిస్తుంది. ఆఫర్ కొనుగోలు చేసిన నాటి నుండి 30 రోజుల వరకు చెల్లుతుందని వివారించారు. మధ్యాహ్నం 1 గంటకి చేసిన ఆర్డర్స్ 21 పట్టణాల్లో అదే రోజు డెలివరీ చేయబడతాయి.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక ఏ.ఏ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ మరియు గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిభిరాన్ని గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. యేసుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కే. యేసుబాబు మాట్లాడుతూ యువత రక్తదానం చేయడం ఎంతో మంచిదని, అలా చేయడంతో వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడమే కాకుండా ఆపదలో వున్న వారికి మీరు చేసిన రక్తదానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 170 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు,10 మంది సిబ్బంది మొత్తంగా 180 మంది రక్తదానం చేసి, ఆంధ్ర లయన్స్ బ్లడ్ సెంటర్, ఆంధ్ర హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 90 మంది, శ్రీమతి చిగురుపాటి మంజువాణి వరప్రసాద్ లయన్స్ డిస్ట్రిక్ట్ 316డి బ్లడ్ బ్యాంక్ వారికి 90 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నార్త్ సౌత్ ఫౌండేషన్, అమెరికా వారి స్కాలర్‌షిప్స్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున ఆరుగురికి రూ. 60,000/- లను ముఖ్య అతిథి కే. యేసుబాబు అందచేయడం జరిగిందని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డా. కామినేని అచ్యుత్ బాబు బృందం, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బొర్రా నాగేశ్వరావు, సెక్రటరీ లయన్ చలసాని శ్రీధర్, ట్రెజరర్ లయన్ మేరుగు పెరుమాళ్ళు, మాజీ గవర్నర్ లయన్ వై.పి.సి.ప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రాంతీయ అధికారి పి.విజయ్ బాబు, వివిధ లయన్స్ క్లబ్ మెంబర్లు, పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు పి.రామకృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్, అకాడమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జి.వి.వి.సత్యనారాయణ మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు వేగవంతం

విశాలాంధ-కూచిపూడి : మొవ్వమండలంలోని 16 సచివాలయాలలో లోగల ఇంటి పన్ను వసూలు పై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శులు దృష్టి సారించి త్వరితన పూర్తి చేయాలని ఉయ్యూరు డి ఎల్ పి ఓ (ఇన్చార్జి) జి సంపత్ కుమారి ఆదేశించారు. ఆమె మొవ్వ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 21 మేజర్, మైనర్ పంచాయతీల ద్వారా ఒక కోటి 96 లక్షల రూపాయలువసూలు కావాల్సి ఉండగా కేవలం 70 లక్షల రూపాయలు మాత్రమే వసూలు అయినాయని పేర్కొంటూ ఈనెలఖరికి 90% వరకు పూర్తిచేసి లక్ష్యాన్ని అధిగమించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లించాలని ఆదేశించారు. సచివాలయాలలో వచ్చే స్పందన అర్జీలను ఏ విధమైన పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలో గల విద్యుత్ స్తంభాల వివరాలను జియో టాకింగ్ ద్వారా యాప్ లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి వీర్ల సీతారామరాజు పాల్గొన్నారు

కూచిపూడిలో పోలీసులు కవాతు

విశాలాంధ్ర-కూచిపూడి : ఏప్రియల్.నెలలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా కేంద్రపోలీసు బృందాలు మొవ్వ మండలంలోని కూచిపూడి, మువ్వలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. పామర్రు సీఐ సుభాకర్, కూచిపూడి ఎస్సై శ్రీనివాస్, ఏ ఎస్ ఐ సయ్యద్ అబ్దుల్ విక్రమ్ ల పర్యవేక్షణలో, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అలీ తో పాటు కేంద్ర బలగంపోలీస్ స్టేషన్ నుంచి కూచిపూడి సెంటర్, పెడసనగల్లు రోడ్డు, మీదుగా అగ్రహారం లోని శివాలయం మీదుగా బార్లపూడి రోడ్డు నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. అలాగే మొవ్వలో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించే మొవ్వపాలెం , వేములమడ,కోసూరు ,కాజ, వరకు నిర్వహించారు.

ఇళ్లు నిర్మించుకోవాలి - గొర్ల శ్రీను

విశాలాంధ్ర-గుడివాడ : జగనన్న ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పేద ప్రజల సొంతింటి కల సహకారం అయ్యేందుకు ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) సహకరంతో 1728 ఇళ్ళ పట్టా పొందిన లబ్దిదారులకు 31 కోట్లు విలువ గల (ఇంటికి 1,80,000/- ఉచిత హౌసింగ్ లోన్) సాంక్షన్ చేయించడం జరిగిందని వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశంలో గొర్ల శ్రీను మాట్లాడుతూ ఇప్పటికే హౌసింగ్ లోన్ పొందిన లబ్దిదారులు 1728 మంది త్వరితగతిన ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా వార్డు సెక్రటరీలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ హసింగ్ ఇఇ బి.వి రవికాంత్, డిఇఇ యం.రామోజీనాయక్, ఏఇ సుబ్బారావు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన ఎన్టీఆర్ స్టేడియం పవర్ లిఫ్టర్స్

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్టిఆర్ స్టేడియం జిమ్‌కు చెందిన వెయిట్ లిఫ్టర్స్ ఇటీవల జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఓవరాల్ జిల్లా ఛాంపియన్లుగా నిలించినట్లు స్టేడియం కమిటి కోశాధికారి తాహశీల్థార్ ఎ.వి రామాజనేయులు, జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావులు తెలిపారు. బుధవారం ఎన్టిఆర్ స్టేడియంలో వివిధ పతకలు సాధించిన కీడాకారులను అభినందిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా స్టేడియం కమిటి కోశాధికారి తాహశీల్థార్ ఎ.వి రామాజనేయులు మాట్లాడుతూ ఈ పోటిలలో కె. మణిక్యాలరావు 105 కేజీల శరీర బరువు విభాగంలో మొతం 290 కేజీల బరువునెత్తి బంగారు పతకం, డి.రాజ్‌కుమార్ 66 కేజీల విభాగంలో మొత్తం 245కేజీలు ఎత్తి వెండి పతకం, కె.జీవన్‌కుమార్ 74 కేజీల విభాగంలో 70కేజీలు బరువునేత్తి బంగారు పతకం, ఎం.అజయ్‌కుమార్ 83కేజీల విభాగంలో 415 కేజీలు బరువునెత్తి బంగారు పతకం, పి.స్వాతిశ్రీ, జి.ధనుష్‌లు బంగారు పతకాలు, కె.ఫణికుమార్ వెండి పతకలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలలో అసిసెంట్ కోచ్ జంపా ఉషాకుమారి, స్టేడియం మేనేజర్ ఎం. సత్యనారాయణ, సిబ్బంది, పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను పంపిణీ



విశాలాంధ్ర-పెడన : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ దాక్యుమెంట్లను 9 వ సచివాలయంలో బుధవారం చైర్పర్సన్ కటకం నాగకుమారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మెట్ల సుబ్రమణ్యం, 23వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉమ్మిటి తనుజ, 20వ వార్డు కౌన్సిలర్శ్రీమతి కొసనం. కరుణకుమారి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి రాహే తున్నిసా, వీఆర్వో ప్రసాద్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా విద్యాసంస్థ సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక సీయోను అనాథ వృద్ధాశ్రమ నిర్మాణానికి చల్లపల్లిలోని మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థ సాయమందించింది. సంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆశ్రమ నిర్మాణానికి టన్ను ఇనుము, 100 బస్తాల సిమెంటు వితరణగా అందచేశారు. బుధవారం ఆశ్రమ ప్రాంగణానికి వచ్చిన కరస్పాండెంట్ ఆంద్రూ గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతిలు చెక్కును ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఐటీడీపీ సోషల్ మీడియాలో చేస్తున్న అరాచకాలకు మహిళలు బలైపోతున్నారని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.సీఎం జగన్ పెద్ద మనసుతో 20 లక్షల ఎక్స్ గ్రేషియో గీతాంజలి కుటుంబానికి ప్రకటించారని చెప్పారు.గీతాంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అయోధ్య నగర్ లో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి గునుపుడి చందు అధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పలువురు నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతు ఇంటి పట్టా వచ్చిందన్న ఆనందంలో తన సంతోషాన్ని పంచుకున్న గీతాంజలి పై ఐటీడీపీ వారు సైకోల్లా వ్యవహరించి గీతాంజలి ప్రాణాలు తీసుకునేలా చేశారన్నారు. వారి ఆగడాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని మహిళల పట్ల ఎలా వ్యవహరించాలో ముందు టీడీపీ నాయకులు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలంటే గౌరవం లేకుండా వ్యవహరించడం, మహిళల పట్ల అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇదంతా నారా లోకేష్ సారథ్యంలోనే జరుగుతోందని, గీతాంజలి మృతికి లోకేష్ కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎంత మనోవేదనకు గురికాకుంటే ఆమె రైలు కింద పడి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయతిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలి ప్రాణాలు తీసిన టీడీపీ, జనసేనలకు రాష్ట్రంలోని మహిళలంతా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ వైసిపి అధ్యక్షులు గుండె సుందర్ పాల్,మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రివేణి రెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్,గునిపుడి చందు,ఆర్య వైశ్య నాయకులు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు పల్లపోతు మురళీకృష్ణ,,తదితరులు పాల్గొన్నారు.

కలిసి రండి ఊళ్లను మార్చేద్దాం

విశాలాంధ్ర-కూచిపూడి : ఊరు బాగుపడితే మన బతుకులు బాగుపడినట్లే 'పల్లెబాట'లో గ్రామాల అభివృద్ధికి నడుంబిగిద్దామని వర్ల కుమార్ రాజా పిలుపు మన గ్రామం మన బాధ్యత నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్లకుమార్ రాజా చేపట్టిన పల్లె బాట కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ మేరకు మొవ్వ మండలం చినముత్తేవి, కారకం పాడు, యద్దనపూడి, పెడసనగంటిపాలెం, బార్లపూడి, గ్రామాలలో పల్లెబాట 38వ రోజైన బుధవారం పర్యటించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామ స్వరాజ్యం నేతి బీరకాయలో నెయ్యిలా తయారైందని, గ్రామాల నిధులు బొక్కేశాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గ్రామాల్లో రోడ్లు లేవు. తాగునీరు అందని దుస్థితికి జగన్మోహన్ రెడ్డే కారణమని ధ్వజమెత్తారు. మన గ్రామాలను మనం బాగు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పంచాయతీల నిధులు బొక్కేస్తే స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ గ్రామాల్లోని మట్టి, ఇసుక దోచుకుంటున్నాడని. ప్రతి గ్రామాన్నీ సమస్యలకు కేంద్రంగా మార్చాడని, స్థానిక సంస్థలకు చెందిన నిధులు బొక్కేసి, పంచాయతీలను నిర్వీర్యం చేశాడని ఆరోపించారు.వీధి దీపాలు వేయడానికి, రోడ్లపై గుంతలు పూడ్చడానికి కూడా సర్పంచులు దేబురించే పరిస్థితిని జగన్ మోహన్ రెడ్డి కల్పించాడని ఇలాంటి దుర్మార్గుల పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ కదం తొక్కాలని పిలుపునిచ్చారు. మన ఊరిని బాగు చేసుకోవడం మన బాధ్యతనిమన ఊరు బాగున్నపుడే మనమూ బాగుంటాం. అభివృద్ధికి చేరువ అవుతాం. చిన్నతనం అనుకోకుండా కష్టపడి మన ఊళ్లను అభివృద్ధి చేసుకుందాం. రాష్ట్రం నుండి జగన్మోహన్ రెడ్డిని, నియోజకవర్గం నుండి కైలే అనిల్ కుమార్ ను తరిమికొడదామని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.

ఘనంగా శ్రీసంపటాలమ్మ తల్లి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి గ్రామదేవత, చల్లనితల్లి శ్రీసంపటాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ 25వ వార్షిక మహెూత్సవాలు వైభవంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు బుధవారంతో ముగియగా, ఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు అమ్మవారికి విశేష అలంకరణలు చేసిప్రత్యేక పూజలు చేశారు. బుధవారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరుగ్గా, సుమారు ఐదు వేల మంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకట్రాము ఆలయకమిటీ పెద్దలు స్వాగతం పలికి సత్కరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, టీడీపీ నేతలు బండె రాఘవ, మోర్ల ప్రసాద్, మోర్ల శివ, ఆలయ కమిటీ పెద్దలు యడ్ల మదుసూధనరావు, రావులపల్లి వెంకటేశ్వరరావు, లంక కొండలు, వేముల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు జగన్: వీరపనేని

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త వీరపనేని శ్రీనివాస రామానుజం (నాని) బుధవారం అన్నారు. మండలంలోని వానపాముల గ్రామానికి చెందిన నాని విశాలాంధ్రకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు, సంక్షేమ పథకాలు అమలు చేసిన తీరును బట్టి రాష్ట్ర ప్రజలు తిరిగి జగన్మోహన్ రెడ్డికి మరొకసారి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ప్రజల మన్నలను పొందే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశారని వివరించారు. పామర్రు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించడానికి ఎమ్మెల్యే కైలే తన శక్తికి మించి కృషి చేశారని నాని కొనియాడారు.